సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కందారపు మురళి

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

సిఐటియు 16 వ రాష్ట్ర మహాసభలు పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో 2-4 తేదీల్లో ఘనంగా జరిగాయి. రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులుగా ఏవి నాగేశ్వరావు, సిహెచ్ నరసింగరావు, కోశాధికారిగా కె.ఆర్.కె మూర్తి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తిరుపతి జిల్లా నుంచి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కందారపు మురళి, రాష్ట్ర కమిటీ సభ్యులుగా జిబిఎస్ మణ్యం, అంగేరి పుల్లయ్య, గోల్కొండ వెంకటేష్ , ఆర్ .లక్ష్మి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ గా వేణుగోపాల్‌ను ఎన్నుకున్నారు.

ప్రతిపక్షాలను అణచివేసేందుకే..!

'నిర్బంధ' జీవోపై రాజకీయ పార్టీల ఆగ్రహం

'ప్రతిపక్షాలను అణచివేసేందుకే జగన్ ప్రభుత్వం నిర్బంధ జీవోను తీసుకొచ్చిందని, ప్రజాస్వామ్యాన్ని కూనీ చేయాలనుకోవడం సరైంది కాదని, అధికార పార్టీ నియంతృత్వ ధోరణి మార్చుకోవాలి' అని రాజకీయ పార్టీలు సూచించాయి. కందుకూరు, గుంటూరు ఘటనను ఎత్తిచూపుతూ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా తీసుకొచ్చిన జీవో నంబర్ 1ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నియంతృత్వ జీవోపై అభిప్రాయాలు వారి మాటల్లోనే.. **ప్రజాశక్తి-తిరుపతి సిటి**

జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలి

రాష్ట్రంలో రోడ్డుషోలు, ర్యాలీలు నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవోను తక్షణమే ఉపసంహరించుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం తమ వైఫల్యాలు కప్పిపుచ్చుకునేందుకు ఈ జీవో తీసుకొచ్చింది. పోలీసులకు సర్వాధికారాలు కట్టబెట్టడం ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రమాదం. పోరాడి సాధించుకున్న పౌరహక్కుల్ని ఏ పేరుతో అణచివేసినా సిపిఎం వ్యతిరేకిస్తుంది. ఇప్పటికే కార్మికులు, రైతులు, ప్రజలు తమ కోర్కెలు, హక్కుల కోసం ఆందోళనలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు యంత్రాంగంతో అణచివేస్తోంది, ముందస్తు అరెస్టులు చేస్తోంది. సభలకు, ర్యాలీలకు అనుమతివ్వడం లేదు. ఉన్న గ్రౌండ్‌లు కూడా ప్రభుత్వం ఆక్రమించుకుని పట్టణాల్లో ఖాళీస్థలమన్నది లేకుండా చేస్తోంది. ప్రధాన పట్టణాల్లో సభలు జరుపుకోవడానికి అవసరమైన మైదానాలను కేటాయించాలి.

వందవాసి నాగరాజు, సిపిఎం జిల్లా కార్యదర్శి, తిరుపతి.

అధికార పక్షానికి ఒక రూలు ప్రతిపక్షాలకు మరో రూలా?

ప్రతిపక్షాల సభలకు ప్రజలు వస్తున్నారని చూసి ఓర్వలేకనే ప్రభుత్వం జీవో నెం.1 తీసుకొచ్చింది. ప్రజాస్వామ్య దేశంలో ప్రతి ఒక్కరూ సభలు, సమావేశాలు నిర్వహించుకోవచ్చు. ప్రతిపక్షాలను అణిచివేయాలని ఇలాంటి జీవోను తెచ్చారు. అధికార పక్షానికి ఒక రూలు, ప్రతి పక్షాలకు మరో రూలా?. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న వైన్‌షాపుల్లో కల్తీ మద్యం తాగి 200 మంది చనిపోయారు. దానిపై ఎందుకు చర్యలు తీసుకోలేదు. ప్రభుత్వ మద్యాన్ని నిషేధించారా?. ఒకటి, రెండు సభలలో జరిగిన చిన్న అపశృతులను సాకుగా చూపి ప్రతిపక్షాల నోరు నొక్కేయాలని చూడడం సరైనది కాదు. ప్రభత్వ తీరును, చర్యలను సిపిఐ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. వెంటనే ఈ జీవోను నిలుపుదల చేయాలి. **-పి.మురళీ, సిపిఐ జిల్లా కార్యదర్శి, తిరుపతి.**

స్వేచ్ఛ ఉన్న దేశంలో ఈ జీవోలేంటి..?

సంక్రాంతి కానుక పేరుతో చంద్రబాబు ఇస్తున్న కానుకకు, సభలకు వస్తున్న జనాన్ని చూస్తే దేశంలో పేదోళ్ల పరిస్థితి అర్థమవుతుంది. కానుక పేరుతో 3500 మందికి ఏర్పాటు చేస్తే, వేలాది మంది తరలివచ్చారు. టోకన్లు ఇచ్చే సమయంలో తొక్కిసలాట జరిగింది. ఉచితంగా ఇస్తామంటే రాని పేదోళ్లు ఉండరు. వీటిని సాకుగా చూపి జగన్ ప్రభుత్వం జీవో ఇవ్వడం కరెక్ట్‌కాదు. స్వేచ్ఛ ఉన్న దేశంలో మీటింగ్‌లు పెట్టకుడదనడం సరైనది కాదు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి.

-డాక్టరు చింతామోహన్, మాజీ కేంద్రమంత్రి

చంద్రబాబు అంటే జగన్‌కు భయం పట్టుకుంది

రాష్ట్రంలో జరుగుతున్న ప్రజావ్యతిరేక నిర్ణయాలను ప్రశ్నిస్తూ, ప్రజల్లోకి వెళ్లుతున్న చంద్రబాబుకు వస్తున్న ఆదరణ చూసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి భయం పట్టుకుంది. అందుకే పోలీసులను అడ్డుపెట్టుకుని ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తూ, ప్రతిపక్షాలను అణగదొక్కేందుకు జీవోలు తీసుకొస్తున్నారు. గతంలో మీరు పాదయాత్ర చేసేటప్పుడు ఇలాంటి జీవోలు ఉంటే ప్రజల్లోకి వెళ్లేవారా?. అసెంబ్లీలో జరుగుతున్న తీరును ప్రజలకు వివరించేందుకు చంద్రబాబు శపథం చేసి మరీ ప్రజల్లోకి వెళ్లుతున్నారు. ప్రతి సభకు ఊహించిన దానికంటే రెట్టింపుగా జనం తరలివస్తున్నారు. ఆ సభలకు, ప్రజలకు భద్రత కల్పించాల్సిన పోలీసులు నామమాత్రంగానైనా కనిపించడం లేదు. దాన్ని ప్రశ్నిస్తే ఏకంగా పోలీసుల చేత రోడ్డుషోలు, సభలు, సమావేశాలు, ర్యాలీలు జరపకూడదంటూ జీవోలు ఇప్పించడం దారుణం.

ఎం.సుగుణమ్మ, మాజీ ఎంఎల్‌ఏ, టిడిపి తిరుపతి ఇన్‌చార్జీ.

నియంతృత్వ జీవోపై నిరసన గళం

జీవో కాపీలు దగ్ధం.. ధర్నాలు, రాస్తారోకోలు

'వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రజాస్వామ్యం గొంతునొక్కేలా ఉంది' అని వక్తలు మండిపడ్డారు. జీవోను నిరసిస్తూ జిల్లావ్యాప్తంగా నిరసనలు హోరెత్తాయి. ఎక్కడికక్కడ సిపిఎం ఆధ్వర్యంలో ధర్నాలు, జీవోకాపీలను దహనం చేశారు. బిఎన్ కండ్రిగ, పిచ్చాటూరు, కెవిబిపురం, పుత్తూరుల్లో బుధవారం నిరసనలు జరిగాయి. తిరుపతి, పుత్తూరులో జీవో కాపీలను దహనం చేశారు. శ్రీకాళహస్తిలో అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

బిఎన్ కండ్రిగ : సిపిఎం నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాసరి జనార్దన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ప్రజాస్వామ్య హక్కులను కాలరాసే విధంగా రోడ్లపై ర్యాలీలు, ధర్నాలు, ఆందోళనలు, సభలు పెట్టకూడదని నిషేధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో ఇవ్వడం దారుణమన్నారు. ఇలాంటి జీవోలు నియంతృత్వ పాలనలో తప్ప మరెక్కడా లేవని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధనంజయులు, ఎన్.రమణయ్య, సుబ్బయ్య, తిరుపాలు, కె.రమణయ్య, పోలిశెట్టి, సి.రమణయ్య పాల్గొన్నారు.

కెవిబిపురం : మండల కార్యదర్శి నాగలాపురం నాగరాజు ఆధ్వర్యంలో రాజులకండ్రిగ ప్రధాన రహదారిపై నిరసన తెలిపారు. తక్షణమే జీవోను ఉపసంహరించుకోకపోతే రాబోయే ఎన్నికల్లో భారీ ఓటమిని చవి చూడాల్సి ఉంటుందని హెచ్చరించారు.

పుత్తూరు టౌన్ : అంబేద్కర్ సర్కిల్ వద్ద జీవో కాపీలను దహనం చేసి, అనంతరం ధర్నా నిర్వహించారు. సిపిఎం నాయకులు సుబ్రమణ్యం, సిపిఐ నాయకులు డి.మహేష్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వామపక్షాల నాయకులు గోపి, కృష్ణారెడ్డి, రమేష్, రవి, మణి, సెల్వరాజాచారి, పురుషోత్తం, బాష, భాస్కర్, రమేష్, బబ్లు, ధన, టిడిపి నాయకులు బాలాజీ, ధనపాల్ పాల్గొన్నారు.

పిచ్చాటూరు : సిపిఎం మండల కార్యదర్శి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో తహశీల్దార్ మధుసూదన్‌రావుకు వినతిపత్రం సమర్పించారు.

శ్రీకాళహస్తిలో.. వామపక్షాలు, దళిత గిరిజన సంఘాల ఆధ్వర్యంలో అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వామపక్ష నాయకులు గంధం మణి, జనమాల గురవయ్య సంయుక్తంగా మాట్లాడుతూ ఈ జీవో జగన్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని తెలిపారు. జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపకుడు పులి శ్రీకాంత్, సిపిఐ, ఎంఎల్ న్యూ డెమొక్రసీ నాయకుడు సంక్రాంతి వెంకటయ్య, యానాది సంఘం రాష్ట్ర నాయకులు చందమామల కోటయ్య, కుప్పమ్మ, అన్వర్ బాషా, ఉస్మాన్ బాష వెలివేంద్రం, గోపి, శివ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి టౌన్ : అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం, సిపిఐ, బిఎస్‌పి సంయుక్త ఆధ్వర్యంలో జీవోపత్రాలను దహనం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ జయ చంద్ర ,సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి, బీఎస్పీ పార్టీ నగర అధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ బ్రిటీష్ కాలం నాటి చట్టం తెచ్చి ప్రజాస్వామ్యాన్ని అణిచివేయాలని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చూస్తున్నారని ధ్వజమెత్తారు. ర్యాలీలు, రోడ్ షోలు, సభలు సమావేశాలకు నిరాకరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 1ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన జీవో ముఖ్యమంత్రికి వర్తించదా అని అన్నారు. నిన్న రాజమహేంద్రవరంలో నాలుగు కిలోమీటర్ల పైగా ప్రధాన రహదారిపై ప్రజలకు అంతరాయం కలిగిస్తూ ఐదు కిలోమీటర్ల పైగా ర్యాలీగా వెళ్లి బహిరంగ సభ స్థలం దగ్గరికి చేరుకున్నారని అప్పుడు వర్తించదా? అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయి లక్ష్మి, మాధవ్, వేణు, పెంచలయ్య, రాధాకష్ణ, నదియా పాల్గొన్నారు

గూడూరు : టవర్‌క్లాక్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. జీవోప్రతులను దహనం చేశారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్ ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ చిల్లకూరు మండల శాఖ కార్యదర్శి గుండాల రమేష్, సిపిఎం నాయకులు పి.మణి, ఆర్.శ్రీనివాసులు, పుట్టా శంకరయ్య పాల్గొన్నారు.

గూడూరులో...

తిరుపతిలో..

అందరినీ కలుపుకు పోతా : నేదురుమల్లి

ప్రజాశక్తి-వెంకటగిరి

వెంకటగిరి నియోజకవర్గ సమన్వకర్తగా అందరిని కలుపుకొని పోతానని నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బుధవారం సమన్వకర్త బాధ్యతలు తీసుకున్న తరువాత కార్యకర్తలను కలుసుకోవాలని వచ్చినట్లు తెలియజేశారు. వెంకటగిరి రాజా, ఎస్‌విబిసి చానల్ చైర్మన్ సాయికృష్ణ యాచేంద్ర వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్భంగా సాయికృష్ణ యాచేంద్ర మాట్లాడారు. నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తండ్రి జనార్ధన్‌రెడ్డి వెంకటగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపారని కొనియాడారు. వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఏ నిర్ణయం తీసుకున్న తాము కట్టుబడి పనిచేస్తామని తెలియజేశారు. అనంతరం రామ్‌కుమార్‌రెడ్డి బంగ్లాలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమన్వకర్తగా పార్టీ జరుగుతున్న విభేదాలను కట్టడి చేసి పార్టీ మరోసారి నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీ గెలిచే విధంగా కృషిచేస్తానన్నారు. పార్టీలో ఎలాంటి గ్రూపు రాజకీయాలు లేకుండా తిరుపతిజిల్లాలోని 7స్థానాలు గెలిచే విధంగా చర్యలు తీసుకుంటానని తెలియజేశారు. ఈయన వెంట పార్టీ సీనియర్ నాయకులు నెమ్మళ్లపూడి సురేష్‌రెడ్డి, ఢిల్లిబాబు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు రాష్ట్ర గవర్నర్ రాక

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

గురువారం రాష్ట్ర గవర్నర్ బిశ్వ భూషణ్ హరి చందన్ జిల్లాలో పర్యటించనున్నట్టు కలెక్టర్ కె వెంకట రమణారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 5 న బుధవారం ఉదయం గన్నవరం విమానాశ్రయం నుండి బయలుదేరి ఉదయం 11 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకొని, దగ్గరలో ఉన్న బాలాజీ వైద్య కళాశాల రీసెర్చ్ సెంటర్ లో ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. మ.1.30 గంటలకు తిరుపతి ఎస్ .వి. వైద్య కళాశాలలో డిజిటల్ లైబ్రరీ భవనానికి శంకుస్థాపన చేస్తారు. అనంతరం తిరుమల శ్రీ పద్మావతి అతిథి గహం చేరుకొని కొద్దిసేపు విశ్రాంతి అనంతరం 3.20 గంటలకు తిరుమల శ్రీవారిని దర్శించుకుని , సాయంత్రం 5.10 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకొని గన్నవరం తిరుగు ప్రయాణం కానున్నారు.

ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

ఐద్వా 13వ జాతీయ మహాసభలు కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురంలో జనవరి 6-9 తేదీల్లో జరగనున్నాయి. ఈ మహాసభలకు తిరుపతి జిల్లా నుండి జిల్లా కార్యదర్శి డాక్టర్ పి.సాయి లక్ష్మి ప్రతినిధి గా వెళ్లనన్నారు. ఈ మహాసభలను జయప్రదం చేయాలని సాయిలక్ష్మి విజ్ఞప్తి చేశారు. మహిళల పైన లైంగిక వేధింపులు, హత్యలు, అత్యాచారాలు పెరిగిపోయాయని, వీటి సమస్యల పరిష్కారానికి జాతీయ మహాసభ వేదిక కానున్నది.

బాలాజీ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవం

ప్రత్యేక ఆకర్షణగా నటి అనసూయ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

స్థానిక నెహ్రూ వీధిలో నూతన బాలాజీ వస్త్ర షాపింగ్ మాల్‌ను బుధవారం ఘనంగా ప్రారంభించారు. కేరళ వాయిద్యాల నడుమ నటి, యాంకర్ అనసూయ షాపింగ్ మాల్ వద్దకు విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం షాపింగ్ మాల్ ను సందర్శించి అక్కడ దొరుకుతున్న వస్త్ర రకాలను, నాణ్యతను పరిశీలించారు. అనంతరం మీడియానుద్దేశించి అనసూయ మాట్లాడుతూ బాలాజీ షాపింగ్ మాల్ లో అత్యంత నాణ్యమైన, కుటుంబానికి అవసరమైన అన్ని రకాల వస్త్రాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. శ్రీకాళహస్తి ప్రాంత ప్రజలు బాలాజీ షాపింగ్ మాల్ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఇక సినీ జీవితంపై పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ రంగస్థలం తన కెరీర్ ని మలుపు తిప్పిందన్నారు. నటనకు అవకాశం ఉన్న పాత్రలు చేస్తూ ముందుకు వెళ్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం మూడు చిత్రాల్లో చూస్తున్నారని కితాబిచ్చారు. శ్రీకాళహస్తికి వచ్చి, రాహు కేతు పూజలు చేసుకుని స్వామి అమ్మవార్లను దర్శించుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మసూదన్ రెడ్డి కూడా షాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. షాపింగ్ మాల్ అధినేత బాలాజీ, శుభమస్తు షాపింగ్ మాల్ అధినేత రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నగర అభివృద్ధే ధ్యేయంగా కౌన్సిల్ అజెండా

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

నగర అభివృద్ధే ధ్యేయంగా కౌన్సిల్ అజెండా రూపొందించాలని నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష అధికారులను ఆదేశించారు. బుధవారం మేయర్ డాక్టర్ శిరీష అధ్యక్షతన నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో కమిషనర్ అనుపమ అంజలి, ఉప మేయర్లు అభినయ రెడ్డి, ముద్ర నారాయణ అన్ని విభాగాల అధికారులతో ప్రీ కౌన్సిల్ మీట్ నిర్వహించారు. పలు అభివద్ధి పనుల పురోగతి, ప్రజాభివద్ధికై చేయాల్సిన పనులపై చర్చించారు. ఈ సందర్భంగా మేయర్, కమిషనర్ మాట్లాడుతూ నగర అభివద్ధికి ఏ పనులు అవసరమో అవి త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అందులో భాగంగానే నగరంలో 13 మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణం మరింత వేగంగా జరిగేలా చూడాలని, ఇందుకు నిధులు త్వరగా విడుదల చేస్తామన్నారు. అలాగే పలు ప్రాంతాల్లో డ్రైనేజీ కాలువలు, సి.సి.రోడ్ల నిర్మాణానికి అంగీకరించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు ఎస్.కె.బాబు, రామస్వామి వెంకటేష్, నరసింహాచారి, ఉమా అజయ్, గణేష్, అదనపు కమిషనర్ సునీత, ఉన్నారు.

వైయస్‌ఆర్ కొత్త పింఛన్లు మంజూరు : మేయర్

నగర పాలక సంస్థ కార్యాలయంలో మేయర్ ఛాంబర్‌లో బుధవారం ఉదయం 27వ డివిజన్ సంబంధించి పింఛన్లను మేయర్ శిరీష అందజేశారు. ప్రతినెలా మొదటిరోజే ఆదివారమైనా, సెలవు దినమైనా లబ్ధిదారులకు గడప గడపకూ వచ్చి ఠంచన్‌గా అందిస్తున్నామని తెలిపారు. కొత్త పింఛన్లకు అర్హులైతే దరఖాస్తు చేసుకున్న 21 రోజుల్లోనే పింఛన్లు మంజూరు చేస్తామన్నారు. నగర పాలక సంస్థ పరిధిలో 19,142 పింఛన్లు అందజేస్తున్నామని తెలిపారు. వైఎస్ఆర్‌సిపి నాయకులు తులసియాదవ్, చింత రమేష్, గీత యాదవ్ పాల్గొన్నారు.

చిరుధాన్యాల ప్రాధాన్యత తెలుసుకోవాలి

ప్రజాశక్తి -శ్రీకాళహస్తి

' మనమంతా కల్తీ ఆహార ప్రపంచంలో ఉన్నామనీ, చిరుధాన్యాల ప్రాధాన్యత తెలుసుకుంటే ఆరోగ్యం మన సొంతం' అని స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె బియ్యపు పవిత్రా రెడ్డి అన్నారు. పట్టణంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో "మిలెట్ మార్ట్"ను బుధవారం పవిత్రా రెడ్డి ప్రారంభించారు. విన్స్ ఆర్గనైజేషన్ సభ్యులు మీరా, మహాలక్ష్మి, కౌసల్య, యమున, ఆర్టిసి డిపో డీఎం రజవర్ధన్ రెడ్డి, మెప్మా పీడీ రాధమ్మ, కమిషనర్ వెంకట్ రమణ, గరికపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు భూములు పంచాలి

సిపిఎం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయ ముట్టడి

ప్రజాశక్తి - బిఎన్ కండ్రిగ

మండలంలోని పేదలకు సాగుభూములు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి జనార్ధన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలపై భారాలు వేస్తూ, సంక్షేమ పథకాలను నవరత్నాల పేరుతో నకిలీ రత్నాలుగా మారుస్తూ మోసం చేస్తోందన్నారు. సిఎం అధికారంలోకి వచ్చి నాలుగేళ్లవుతున్నా ఒక్క ఎకరా కూడా పేదలకు ఇచ్చిన దాఖలా లేదన్నారు. కోనేరు రంగారావు సిఫార్సుల మేరకు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఆరు లక్షల ఎకరాలు పైగా అన్యాక్రాంతమైనట్లు నివేదికలో వచ్చిందని,ఆ భూములను తక్షణమే ప్రభుత్వం స్వాధీనం చేసుకుని పేదలకు పంచాలని ఏళ్ల తరబడి ఆందోళన చేస్తున్నా అధికారులు స్పందించకపోవడం శోచనీయమన్నారు. బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో గాజులపెళ్లూరు రెవెన్యూలో సర్వేనంబర్ 45, 35, 42లలో వేలాది ఎకరాలు అన్యాక్రాంతమయ్యాయని, బీడు భూములుగా ఉన్నాయని విమర్శించారు. కాటూరు రెవెన్యూ సర్వే నంబర్ 29లో తొమ్మిది ఎకరాల ప్రభుత్వ భూమిని గత 15 సంవత్సరాలుగా పద్మావతిపురం దళితులు సాగు చేసుకుంటుండగా నేటికీ పట్టాలు ఇవ్వలేదని విమర్శించారు. సిపిఎం మండల నాయకులు ధనంజయులు, రమణయ్య మాట్లాడుతూ నెలవాయి గ్రామంలో సర్వే నంబర్ 302 నుంచి 326 వరకు దాదాపు 80 ఎకరాలు ప్రభుత్వ భూమిని దళితులు 20 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నారని, వారికి ఇప్పటికీ పట్టాలు ఇవ్వలేదన్నారు. అనంతరం మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వెంకట సుబ్బయ్యకు వినతిపత్రం అందజేశారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ స్పందిస్తూ తక్షణమే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎంపిడిఓ ఆఫీసు వద్ద సభ జరుగుతుండగా స్థానిక ఎంఎల్‌ఎ ఆదిమూలంకు వినతిపత్రాన్ని అందజేశారు. రాబోయే భూపంపిణీలో పేదలందరికీ పట్టాలిస్తామని ఎంఎల్‌ఎ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం తిరుపతి జిల్లా అధ్యక్షులు రమణయ్య, రైతు సంఘం ఉపాధ్యక్షులు బాల గురవయ్య, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష ,కార్యదర్శులు సుబ్బయ్య, తిరుపాలు, నాయకులు పోలిశెట్టి, సి రమణయ్య, కే రమణయ్య, శ్రీనివాసులు, నెలవాయి, పద్మావతి పురం, నీర్పాకోట, కారణిమిట్ట, గాజుల పెళ్లూరు, తదితర గ్రామాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బిఎన్ కండ్రిగ మండలం కాటూరు రెవెన్యూలోని దాదాపు 40 ఎకరాల భూమిని విఎస్ పురం దళితులు ఎంతోకాలంగా చెట్టుపుట్ట చదును చేసుకుని సాగు చేస్తున్నారని, వారికి పట్టాలివ్వాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఆంబాకం చిన్నిరాజ్ డిమాండ్‌చేశారు. విఎస్‌పురంలో సిపిఐ మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య ఆధ్వర్యంలో సమావేశం జరిగింది.

తహశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తూ...

మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని సిద్ధం చేయాలి : కమిషనర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

నగరం నుంచి ఉత్పత్తి అయ్యే మురుగునీటిని శుద్ధి చేసేందుకు వినాయకసాగర్ వద్ద ఏర్పాటు చేస్తున్న 5 ఎంఎల్‌డి మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు సిద్ధం చేయాలని కమిషనర్ అనుపమ అంజలి అన్నారు. బుధవారం శుద్ధి కేంద్రాన్ని ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శుద్ధి కేంద్రం నిర్మాణ పనులు పూర్తి కావచ్చాయని, మిగిలిన పనులు త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకు రావాలన్నారు. అనంతరం వినాయకసాగర్‌ను పరిశీలించి ఫిబ్రవరి 15లోపు మొదటి దశ పనులు పూర్తి చేయాలన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మున్సిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్ ఉన్నారు.

శరవేగంగా మాస్టర్‌ప్లాన్‌రోడ్లు

నగరంలో ట్రాఫిక్ కష్టాలు తగ్గించి, ప్రజల సమయాన్ని ఆదా చేయడమే లక్ష్యంగా ఏర్పాటు చేస్తున్న మాస్టర్‌ప్లాన్‌రోడ్ల నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయని కమిషనర్ తెలిపారు. 13 ప్రాంతాల్లో మాస్టర్‌ప్లాన్ రోడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇంజినీరింగ్, టౌన్‌ప్లానింగ్ అధికారులతో కలిసి అక్కారంపల్లి, తిమ్మినాయుడుపాలెం మాస్టర్‌ప్లాన్ రోడ్లను పరిశీలించారు. కమిషనర్ వెంట కార్పొరేటర్ ఆదం రాధాక్రిష్ణారెడ్డి ఉన్నారు.

'రోప్‌వే' సాధ్యాసాధ్యాలపై త్వరలో అధ్యయనం : ఎంపి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతి నగరంలో ట్రాఫిక్ రద్దీ తగ్గించేందుకు, అలాగే దైవ దర్శనానికి విచ్చేసే యాత్రికులకు మరచిపోలేని అనుభూతి కల్పించేందుకు పర్వతమాల పరియోజన కార్యక్రమం కింద "రోప్ వే" ఏర్పాటు చేయాలని డిసెంబర్ నెలలో నేషనల్ హైవేస్ లాజిస్టిక్స్ మేనేజ్మెంట్ లిమిటెడ్ ముఖ్య కార్య నిర్వహణాధికారి ప్రకాష్ గౌర్‌తో తిరుపతి ఎంపి మద్దిల గురుమూర్తి పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఢిల్లీలో భేటీ అయ్యారు. ఇదిలా ఉండగా దేశవ్యాప్తంగా 10 రోప్‌వే ప్రాజెక్టుల కోసం సాధ్యాసాధ్యాల అధ్యయనం చేపట్టాలని, అందులో భాగంగా తిరుపతిలో రోప్ వే ప్రాజెక్ట్ సాధ్యాసాధ్యాలపై నేషనల్ హైవేస్ లాజిస్టిక్స్ మేనేజ్మెంట్ లిమిటెడ్ అధ్యయనం చేసేందుకు ఆదేశించారని సమాచారం. ఈ నేపథ్యంలో తిరుపతిలో నాలుగు కిలోమీటర్ల పరిధిలో రోప్‌వే సాధ్యాసాధ్యాలను త్వరలోనే పరిశీలించే అవకాశం ఉంది.

నల్ల చట్టాలతో తిరోగమనం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

వైసిపి ప్రభుత్వం తీసుకొస్తున్న నల్ల చట్టాలతో రాష్ట్రం తిరోగమన బాట పట్టిందంటూ టీడీపీ నేతలు బుధవారం విమర్శించారు. ఒకపక్క భారతదేశాన్ని ప్రపంచంలోనే అత్యంత పటిష్ఠమైన రాజ్యాంగ వ్యవస్థ కలిగిన అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా కొనియాడుతుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ రెడ్డి తూట్లు పొడిచేలా వ్యవహరిస్తున్నాడంటూ ఏద్దేవా చేశారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి, మిన్నల్ రవి, కాసరం రమేష్, యం.ఉమేష్ రావు, షేక్ జిలానీ, వజ్రం కిషోర్ పాల్గొన్నారు.

గీత కార్మికుల బీమా పెంపు హర్షణీయం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

కల్లు గీత కార్మికులకు బీమాను రూ.5 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచడం హర్షణీయమని శ్రీకాళహస్తి గౌడ సంక్షేమ సంఘం నాయకులు కొనియాడారు. సీఎం జగన్ గౌడ్ల సంక్షేమం కోసం తీసుకున్న ఈ నిర్ణయాన్ని హర్షిస్తూ బుధవారం స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డిని గౌడ సంక్షేమ సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు. జిల్లా గౌడ సంక్షేమ సంఘం లీగల్ అడ్వైజర్ ఉదయగిరి మోహన్ గౌడ్, జడపల్లి పాపయ్య గౌడ్, తిరుకాల పురుషోత్తం గౌడ్ పాల్గొన్నారు.

ఎస్వీయూలో శ్రీవారిని దర్శించుకున్న తిప్పారెడ్డి

ప్రజాశక్తి - క్యాంపస్

టీటీడీ నిధులతో ఎస్వీయూలో నిర్మించిన శ్రీవారి ఆలయాన్ని వైకుంఠ పర్వదినాలలో అంబేద్కర్ గ్లోబల్ న్యాయ కళాశాల చైర్మన్ డాక్టర్ తిప్పారెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ తిప్పా రెడ్డి మాట్లాడుతూ యూనివర్సిటీ విద్యతోపాటు ఆధ్యాత్మికంగా ఎంతో పురోగతి చెందుతుందని తెలిపారు. వైకుంఠ పర్వదినాలలో శ్రీవారి ఆలయాన్ని అంగరంగ వైభవంగా తీర్చిదిద్దినందుకు యూనివర్సిటీ అధికారులకు అభినందనలు తెలిపారు. ఆయన వెంట శ్రీవారి ఆలయ నిర్మాణ సాధన కమిటీ కన్వీనర్ డాక్టర్ పర్చూరు నారాయణ గౌడ్ ఉన్నారు.

నేతాజీ అందరికీ ఆదర్శం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

నేటి తరం నేతాజీ సుభాష్ చంద్రబోస్ ను ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలనీ, అప్పుడే అంతరాలు లేని భారత సమాజం ఏర్పడుతుందని ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పివి సుందర రామరాజు పిలుపునిచ్చారు. పట్టణంలో బుధవారం ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా మహాసభలను ప్రారంభించారు. జనవరి 25, 26వ తేదీల్లో కాకినాడలో జరిగేఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర మహాసభలలో కార్యచరణ రూపొందించి నూతన కమిటీలను ఎన్నుకుంటామని చెప్పారు. అనంతరం తిరుపతి జిల్లా ఫార్వర్డ్ బ్లాక్ కమిటీని కార్యదర్శి తాలేటి రామచంద్ర ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దొరై రాజు, ఉపాధ్యక్షుడిగా జయరామయ్య, ప్రధాన కార్యదర్శిగా మోహన్ రావు, కార్యదర్శిగా కన్నయ్యలు ఎన్నికయ్యారు.

నువ్వుల విత్తనాలు పంపిణీ

రేణిగుంట : రైతులందరూ ప్రకతి వ్యవసాయంపై ముగ్గు చూపాలని రాస్ కషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాసులు రైతులను కోరారు. బుధవారం మండలంలోని కరకంబాడి వద్దు గల రాస్- కషి విజ్ఞాన కేంద్రం తిరుపతి వారు భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి ఢిల్లీ వారి సహకారంతో జాతీయ ఆహార భద్రతా పథకం కింద నూనె గింజ పంటలలో నిర్వహిస్తున్న సామూహిక మొదటి తరహా ప్రదర్శనా క్షేత్రాల నిమిత్తం రైతులకు నువ్వుల సాగు యాజమాన్యంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ అధిక దిగుబడినిచ్చే నువ్వుల విత్తనాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా. వి. దివ్య, డా. సుధాకర్, డా. రాము కుమార్, వడమాలపేట మండలం పత్తిపుత్తూరు, చింతకాల్వ, ఎస్.వి. పురం తిరుమండ్యం గ్రామాల నుండి 50 మంది రైతులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి-గూడూరు రూరల్

గూడూరు ప్రగతి సేవా సంస్థ వార్షికోత్సవం సందర్భంగా జనవరి 2 వతేది నుండి 12వ వరకు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. బుధవారం ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో సాయిరాం చారిటీస్ వద్ధాశ్రమంలో వల్లంకొండ సుబ్బారావు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు వల్లంకొండ సురేష్ సహకారంలో వృద్ధులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు చంద్రశేఖర్, ట్రెజరర్ శ్రీనివాసులు, రాము, కార్యవర్గ సభ్యులు రామ్మోహన్‌రావు, ప్రభాకర్, రాము, శీను, కష్ణారెడ్డి, సతీష్ పాల్గొన్నారు.

వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్

రూరల్ పరిధిలోని కేబిఆర్‌పురం గ్రామంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని వాలీబాల్ టోర్నమెంట్‌ను మంత్రి రోజా సోదరులు రాంప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. టోర్నమెంట్‌లో గెలుపొందిన వారికి రోజా ట్రస్ట్ నుండి బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి 15 వేలు రెండో బహుమతి 10 వేలు, మూడో బహుమతికి 3 వేలు అందజేశారు. అనంతరం కేబిఆర్‌పురం దళితవాడ యువతకు వాలీబాల్‌కిట్స్‌ను అందించారు. వైసిపి నాయకులు వడివేలు, శివ, కదిరివేలు, చంద్రబాబు, కుమార్, పాల్గొన్నారు.

గిరిజన మహిళకు వైయస్సార్ బీమా పంపిణీ

ప్రజాశక్తి- ఓజిలి

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్ఆర్ బీమా పథకం ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబాలకు కనీస భరోసా కల్పిస్తోందని కురుగొండ గ్రామ సర్పంచ్ తిరుమలశెట్టి శ్రీలక్ష్మి అన్నారు. ఓజిలి మండలం కురుగొండ గ్రామంలోని గిరిజన కాలనీలో అనారోగ్యంతో మతి చెందిన కుడుముల శివయ్యకు వైఎస్ఆర్ బీమా పథకం ద్వారా మట్టి ఖర్చులు నిమిత్తం తక్షణ సహాయంగా ప్రభుత్వం విడుదల చేసిన పదివేల రూపాయలను బుధవారం సర్పంచ్ తిరుమలశెట్టి శ్రీలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి టి.రమేష్ చేతుల మీదుగా మతుని భార్య కుడుముల కోటమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాంత్ రెడ్డి సేవలు ఉన్నత విద్యారంగానికి అవసరం

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం రెక్టార్‌గా ఉద్యోగ విరమణ పొందిన ప్రొఫెసర్ శ్రీకాంత్ రెడ్డి సేవలు ఉన్నత విద్యారంగానికి అవసరమని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు. రెక్టార్ గా పనిచేసిన మనో విజ్ఞాన శాస్త్ర ఆచార్యులు ప్రొఫెసర్ శ్రీకాంత్ రెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమం బుధవారం శ్రీనివాస ఆడిరియంలో ఘనంగా నిర్వహించారు. వర్సిటీ కుల సచివులు ఆచార్య ఓయండి హుస్సేన్ అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్వీయూ వీసి ప్రొఫెసర్ కె. రాజారెడ్డి మాట్లాడుతూ ప్రొఫెసర్ శ్రీకాంత్ రెడ్డి బోధన, పరిశోధన, విస్తరణ రంగాల్లో ఎంతో కషి చేశారని తెలిపారు. సైకాలజీ ప్రొఫెసర్ గా, సైన్స్ కాలేజీ ప్రిన్సిపల్ గా, రెక్టార్ గా యూనివర్సిటీకి ఎంతో సేవ చేశారని కొనియాడారు. సిమ్స్ డైరెక్టర్ డాక్టర్ వెంగమ్మ మాట్లాడుతూ.. మంచి ప్రతిభ, మంచి వ్యక్తిత్వం గల ప్రొఫెసర్ శ్రీకాంత్ రెడ్డి అందరికీ ఆదర్శమని అన్నారు. శ్రీకాంత్ రెడ్డి సేవలు ఉన్నత విద్యా రంగంలో అవసరమని చెప్పారు. పద్మావతి యూనివర్సిటీ వీసి ప్రొఫెసర్ జమున మాట్లాడుతూ.. సైకాలజీ విభాగంలో తనకు ప్రొఫెసర్ శ్రీకాంత్ రెడ్డితో సుదీర్ఘ అనుబంధం ఉందని గుర్తు చేసుకున్నారు. ఎంతో ఆసామాన్య ప్రతిభను ప్రొఫెసర్ శ్రీకాంత్ రెడ్డి సొంతం చేసుకున్నారని తెలిపారు. విక్రమ సింహపురి యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ జిఎం సుందరవల్లి మాట్లాడుతూ.. విద్యార్థులతో ఉద్యోగులతో ఎంతో గొప్ప అనుబంధాన్ని శ్రీకాంత్ రెడ్డి ఏర్పరచుకున్నారని అన్నారు. ఉన్నత విలువలు కలిగిన ప్రొఫెసర్ శ్రీకాంత్ రెడ్డి జీవితం ఈ తరానికి ఆదర్శప్రాయమని అభిప్రాయపడ్డారు. కర్నూలు క్లస్టర్ యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ సాయి గోపాల్ మాట్లాడుతూ.. సుదీర్ఘకాలం ఎస్వీ యూనివర్సిటీకి విశేష సేవలు చేసిన ప్రొఫెసర్ శ్రీకాంత్ రెడ్డి భవిష్యత్తులోనూ ఆయన ప్రతిభ, అనుభవాన్ని ఉన్నత విద్యారంగానికి వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ శ్రీకాంత్ రెడ్డిని శాలువా, పుష్పగుచ్చం, జ్ఞాపిక, గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ వీసీలు ప్రభాకర్ రావు, రత్నకుమారి, మాజీ రిజిస్ట్రార్లు ప్రతాప్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, సత్యవేలురెడ్డి, యూనివర్సిటీ పాలకమండలి సభ్యులు హనుమంతరావు, ద్వారకనాథరెడ్డి, మధు, పరమగీతం, ఆచార్య జి. మాధవి , నిర్వాహకులు డాక్టర్ సుందర్ , డాక్టర్ జనార్దన్ రెడ్డి, డాక్టర్ సిద్దారెడ్డి, డాక్టర్ పాకనాటి హరికష్ణ యాదవ్ పాల్గొన్నారు.

విలువలకు తిలోదకాలిస్తున్నాం

'మీట్ ది ప్రెస్‌లో' ప్రెస్ అకాడమీ చైర్మన్ కెఎస్ఆర్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

నేడు స్మార్ట్ ఫోన్ ఉంటే చాలు వీడియోలు తీసి సామాజిక మాధ్యమాల్లో ఫోస్ట్ చేస్తున్నారని, అటువంటి వాటికి ప్రజాదరణ కలుగుతోందని, ఒకప్పుడు విలువలను చెప్పిన మనమే నేడు ఆ విలువలకు తిలోదకాలు ఇస్తున్నామని ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో బుధవారం 'మీట్ ది ప్రెస్' కార్యక్రమాన్ని నిర్వహించారు. తిరుపతి ప్రెస్‌క్లబ్ కమిటి అధ్యక్షకార్యదర్శులు భాస్కర్‌రెడ్డి, బాలు మాట్లాడుతూ తిరుపతి ప్రెస్‌క్లబ్ గత 29 ఏళ్లుగా నడపబడుతోందని, ప్రెస్‌క్లబ్‌కు సొంత భవనం లేదని, కరోనా సమయంలో చనిపోయిన జర్నలిస్టులకు ప్రభుత్వం నుండి ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు, జర్నలిస్టుల కాలనీల్లో మౌళిక వసతులు, చిన్నపత్రికల అక్రిడిటేషన్ వంటి సమస్యలను ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్ళారు. అనంతరం ఛైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ అకాడమీ పరిధిలో జర్నలిస్టులకు వివిద అంశాలపై వేదిక్ ప్రిన్సిపిల్స్ ఆఫ్ జర్నలిజం విధానంలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించామన్నారు. తన పరిధిలో చేయగలిగినంత ఖచ్చితంగా చేస్తానన్నారు.

మనోధర్మపరాగం గొప్ప నవల : భూమన్

తిరుపతి టౌన్ : ఆచార్య మధురాంతకం నరేంద్ర అభినందన సభ బుధవారం సాయంత్రం ఎయిర్ బైపాస్ రోడ్ లోని రాస్ ప్రధాన కార్యాలయంలో జరిగింది. ఇటీవల వారి నవల మనోధర్మ పరాగం కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గెలుచుకున్న సందర్భంగా నగరంలోని పలు తెలుగు సంఘాల ప్రతినిధులు తిరుపతి జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో నరేంద్ర ను సత్కరించారు. ప్రముఖ రచయిత, ఉద్యమకారులు భూమన్ ముఖ్య అతిథిగా హాజరై నవల గురించి ప్రసంగించారు. ఈ నవలను టీవీ సీరియల్ గా తీయ దగ్గదన్నారు. ఈ సభకు శతావధాని ఆముదాల మురళి అధ్యక్షత వహించారు. డాక్టర్ మన్నవ గంగాధర ప్రసాద్, డాక్టర్ నెమిలేటి కిట్టన్న, ఆచార్య గార్లపాటి దామోదర్ నాయుడు, ఏనుగు అంకమ నాయుడు, ఈ తరం కవితా వేదిక తరపున తోట వెంకటేశ్వర్లు, తెలుగు భాషోద్యమ సమాఖ్య తరపున గంగవరపు శ్రీదేవి, వేమూరి జయరామ్ ప్రసాద్, డాక్టర్. శైలకుమార్, వాకా ప్రసాద్, పేరూరు బాలసుబ్రమణ్యం, తమటం రామచంద్రారెడ్డి పాల్గొన్నారు

కొత్త పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి రోజా

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్



సిఎం జగన్‌మోహన్‌రెడ్డి చెప్పిన మాట ప్రకారం ఫించన్ డబ్బులను పెంచి అర్హులైన వారికి పార్టీల కతీతంగా మంజూరు చేశారని పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి ఆర్‌కె రోజా తెలిపారు. బుధవారం నగరి నియోజికవర్గ పరిధిలోని నిండ్ర మండలంలో కొత్తగా మంజూరైన ఫించన్లను లబ్దిదారులకు అందించారు. నిండ్ర మండల ఎంపీపీ దీప పాల్గొన్నారు.

బిఎన్ కండ్రిగలో....

బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో నియోజకవర్గ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, ఎంపీపీ మేకల సుబ్బలక్ష్మి, మండల కన్వీనర్ ఆరణి విద్యానాథరెడ్డి కొత్తగా మంజూరైన ఫించన్లు, పెంచిన ఫించన్లను లబ్దిదారులకు అందించారు. నూతనంగా నిర్మించిన సిసి రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎంపీడీవో చంద్రశేఖర్ నాయుడు, ఎంఈఓ రవీందర్ నాథ్, వైసిపి నాయకులు, గురునాథం, ఇమామ్‌భాష, హరినాథ్‌రెడ్డి, అజయ్‌రెడ్డి, పాల్గొన్నారు.

వాకాడులో....

శ్రీ శక్తి భవన్‌లో కొత్త పింఛన్లను గూడూరు శాసనసభ్యులు వెలగపల్లి వరప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఏఎంసీ ఛైర్మన్ వాకాటి నాగభూషణమ్మ, జడ్పిటిసి రౌతు రామకష్ణ, సర్పంచుల సంఘం అధ్యక్షుడు కల్లూరు సర్పంచి దువ్వూరు విజయభాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

దొరవారిసత్రంలో....

సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు కిలివేటి సంజీవయ్య దొరవారిసత్రం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశం మందిరంలో పంపిణీ చేశారు. మూడేళ్లలోనే 90 శాతం హామీలను సిఎం జగన్ నెరవేర్చారన్నారు. ఎంపీపీ దువ్వూరు సుజాతమ్మ, మండల ఉపాధ్యక్షులు దువ్వూరు గోపాల్ రెడ్డి, తాసిల్దార్ గోపిరెడ్డి, ఎంపీడీవో సింగయ్య, సీఐ సోమయ్య పాల్గొన్నారు.

ఘనంగా లూయి బ్రెయిల్ జయంతి వేడుకలు

ప్రజాశక్తి-నారాయణవనం

అంధులకు అక్షర జ్ఞానం అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన ఫ్రెంచ్ మహనీయుడు లూయి బ్రెయిల్ 214వ జయంతిని పురస్కరించుకొని స్థానిక ఎంఆర్సి కేంద్రంలో ఎంఈఓ బాబయ్య ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంఈఓ మాట్లాడుతూ అంధులు నేడు అన్ని రంగాల్లో రాణిస్తున్నారంటే ఆ ఘనతకు లూయి బ్రెయిల్ అందించిన లిపే కారణమన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు బహుమతులు అందజేశారు. జైపాల్, సూర్యకుమారి పాల్గొన్నారు.

దొరవారిసత్రంలో....

దొరవారిసత్రం మండల పరిధిలోని నెలబల్లి గ్రామ పరిధిలో ఘనంగా లూయి బ్రెయిల్ జయంతిని ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎంఈఓ మస్తానయ్య పాల్గొని మాట్లాడుతూ అంధుల జీవితాలలో వెలుగు నింపిన లూయి బ్రెయిల్ జీవిత చరిత్ర ఆదర్శవంతంగా తీసుకోవాలన్నారు. అంధ విద్యార్థులకు బహుమతులిచ్చి ప్రోత్సహించారు. వాసవి, కమలాకర్, రమణయ్య, భారతి, ఉపాధ్యాయుడు సుబ్రహ్మణ్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

పిచ్చాటూరులో....

పిచ్చాటూరు మండలంలోని భవిత సెంటర్ లో జరిగిన లూయి బ్రెయిల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎంఈఓ హేమలత మాట్లాడుతూ అంధుల అక్షర ప్రదాత లూయి బ్రెయిల్ అని అన్నారు.

ఉత్సాహంగా ఉల్లాసంగా... యువజనోత్సవాలు

ప్రజాశక్తి - క్యాంపస్

తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో అంతర్ విశ్వవిద్యాలయాల యువజన ఉత్సవాల కార్యక్రమాలలో భాగంగా రెండవ రోజు వర్సిటీ ప్రాంగణంలో వివిధ రకాల అంశాలతో కూడిన పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో యువత విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా పాల్గొని ప్రదర్శనలు ప్రదర్శించారు. ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో క్లాసికల్ డాన్స్ ని ఎనిమిది మంది విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించారు. ఓపెన్ ఆడిటోరియంలో 11 మందిని విద్యార్థిని, విద్యార్థులు వన్ యాక్ట్ ప్లేను నిర్వహించారు. బ్లాక్ లో క్లాసికల్ ఇన్స్ట్రుమెంటేషన్ సోలో, నాన్ పెర్సెప్షన్ ఏడు మంది, పెర్సెప్షన్ 11 మంది విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించారు. సావేరి సెమినార్ హాల్లో క్విజ్ కాంపిటీషన్ పోటీలలో ఆరు జట్ల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. ఎంవిబి ఇంజనీరింగ్ కాలేజీలో ఆన్ స్పాట్ పెయింటింగ్ పోటీలలో 13 మంది విద్యార్థినీ విద్యార్థులు, స్పాట్ ఫోటోగ్రఫీలో 8 మంది విద్యార్థిని విద్యార్థులు అలాగే క్లే మోడలింగ్లో ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా పాల్గొన్నారు. అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ జాయింట్ సెక్రెటరీ డాక్టర్ బల్జిత్ సింగ్, ఉపకులపతి ఆచార్య దువ్వూరు జమున, రిజిస్ట్రార్ ఆచార్య డిఎం మమత పర్యటించి ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. ఈ కార్యక్రమాలన్నింటిని కోఆర్డినేటర్స్, కో కన్వీనర్స్ అతిథులకు వసతి, భోజనం వంటి ఏర్పాట్లు అందించారు.

దొరవారిసత్రంలో సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-దొరవారిసత్రం:

దొరవారిసత్రం మండల ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఎంపీపీ దువ్వూరు సుజాతమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఎంపీపీ దువ్వూరు సుజాతమ్మ మాట్లాడుతూ మండలంలో తాగు నీటి సమస్య, గ్రామాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులకు సూచించారు. అనంతరం మండల స్థాయి అధికారులు ఆయా శాఖల పనితీరును సమావేశానికి తెలిపారు. మండల పరిధిలోని అక్కరపాకు, వెదురుపట్టు, తొగరాముడి, శ్రీధనమల్లి మొదలగు పంచాయతీలలో కరెంటు సమస్యలు ఉన్నాయని, విద్యుత్‌శాఖ ఏఈ జగదీశ్వర్ సమస్యలు పరిష్కరిస్తామని తెలపడంతో ఆయా పంచాయతీల సర్పంచులు ఏఈపై మండిపడ్డారు. సమస్య ఉన్నప్పుడు ఫోన్లు చేస్తే ఫోన్ తీయరని, లైన్ మాన్ లకు ఫోన్ చేసినా ఫలితం లేదన్నారు. మండల ఉపాధ్యక్షులు దువ్వూరు గోపాల్ రెడ్డి ఎంపీడీవో సింగయ్య ఏఈ పనితీరు మార్చుకోవాలని సూచించారు. తాసిల్దార్ గోపిరెడ్డి, ఎంఈఓ మస్తానయ్య, ఏపిఎం పద్మావతి, సర్పంచులు మధుసూదన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి రజిని, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక చర్యలు

ప్రజాశక్తి-పుత్తూరుటౌన్ : మండలంలోని నేషనూరు పంచాయతీలోని పారిశుద్ధ్యంపై ప్రత్యేక చర్యలను తీసుకున్నామని సర్పంచ్ గోవిందస్వామిరెడ్డి తెలిపారు. మంత్రి రోజా ఆదేశాలతో గ్రామంలో ఎక్కడా పారిశుద్ధ్యం లోపాలు లేకుండా ప్రజలకు అసౌకర్యాలకు తావులేకుండా నిర్వహణ సాగుతోందన్నారు. దోమల వ్యాప్తి అరికట్టడానికి మురుగుకాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తున్నామన్నారు. పంచాయతీ కార్యదర్శి సుజాత, వీఆర్వో మునిరత్నం పాల్గొన్నారు.

యూసీసీని ఉపసంహరించుకోవాలి

ప్రజాశక్తి-గూడూరు రూరల్

యూనిఫామ్ సివిల్ కోడ్ ను ఉపసంహరించుకోవాలని భారత లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక నాయకులు డిమాండ్ చేశారు. బుదవారం గూడూరు పట్టణంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక సభ్యులు మగ్ధూమ్, జమాలుల్లా, నాశిన భాస్కర్ గౌడ్, అన్వర్ బాషా మాట్లాడుతూ గతేడాది డిసెంబర్ 10న రాజ్యసభలో రాజస్థాన్ ఎంపీ డాక్టర్ కిరోడిలాల్ మీనా యూనిఫామ్ సివిల్ కోడ్ పేరుతో ప్రయివేటు బిల్లు ప్రవేశ పెట్టారని, విభిన్న జాతులు, మతాలు, సంస్కతి, సాంప్రదాయాలతో విరాజిల్లుతున్న దేశంలో ఈ బిల్లు అత్యంత ప్రమాదకరమన్నారు. బాబ్రీ మశీదు పేరుతో ధేశంలో మత విద్వేషాలను పెంచి బీజేపీ అధికారంలోకి వచ్చిందన్నారు. ఆర్టికల్ 370, ట్రిపుల్ తలాక్, ప్రస్తుతం యూనిపామ్ సివిల్ కోడ్ ఎన్నికలలో లబ్ధికోసమేనన్నారు. యూసీసీని వెంటనే ఉపసంహరించని పక్షంలో ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఉద్యమాలకు సైతం వెనుకాడబోమని హెచ్చరించారు. ఐక్యవేదిక నాయకులు మగ్ధూమ్, శశికుమార్, కాలేషా, అల్తాఫ్, యస్థాని భాయ్, షేక్ షబ్బీర్, షేక్ యస్థాని, యూసుఫ్ పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని పతనం చేస్తున్నారు: నెలవల

ప్రజాశక్తి-పెళ్లకూరు:

పెళ్లకూరు మండలంలోని చెన్నప్ప నాయుడు పేట, తాల్వాయిపాడు గ్రామాల్లో బుధవారం టిడిపి సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం అధ్యక్షతన ఇదేం కర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతిపక్షాలను అడ్డుకోవడానికి జీవో ఒకటిని తెచ్చారని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తున్నారన్నారు. వైసిపి అరాచక పాలనను ప్రజలు గమనిస్తున్నారని 2024 ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారన్నారు. పెళ్లకూరు మండల టిడిపి అధ్యక్షుడు సంచి కష్ణయ్య, తల్వాయిపాడు సీనియర్ నాయకుడు గంగావతి శ్రీనివాసులు, కార్యదర్శి దేవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

తొట్టంబేడు ఎమ్మార్సిలో డీవైఈవో తనిఖీలు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

తొట్టంబేడు మండల విద్యాశాఖా కార్యాలయంలో పుత్తూరు డీవైఈవో రఘురామయ్య బుధవారం తనిఖీలు చేపట్టారు. మండల విద్యా వనరుల కేంద్రంలో నిధులు దుర్వినియోగం అయ్యాయనీ, కొందరు ఉపాధ్యాయులు విధులకు రాకున్నా జీతాలు చేశారన్న ఆరోపణల నేపథ్యంలో తనిఖీలు జరిగినట్లు సమాచారం. ఒక టీచర్ 14రోజులు మెడికల్ లీవు పెట్టినా దాని సర్వీసు రిజిస్టరులో నమోదు చేయకుండా అదే పేరు గల మరో టీచర్ సర్వీసు రిజిస్టరులో నమోదు చేసినట్లు అధికారులు గుర్తించినట్లు తెలిసింది. అదేవిధంగా ఒక ఉపాధ్యాయుడు మద్యానికి బానిసై విధులకు హాజరు కాకుండా ఉన్నట్లు డీవైఈవో విచారణలో బయట పడినట్లు సమాచారం. అయినా ఈయనకు వేతనం రాసినట్లు తెలిసింది. ఇలా పలు అంశాలపై ఎంఈవో భారతి వద్ద డివైఈవో వివరణ తీసుకున్నట్లు సమాచారం. ఈ విషయమై పుత్తూరు డివైఈవో రఘురామయ్యను వివరణ కోరగా సాధారణ తనిఖీలలో భాగంగా తొట్టంబేడు మండల వనరుల కేంద్రానికి వచ్చినట్లు ఆయన చెప్పుకొచ్చారు. కొన్ని రికార్డులు పరిశీలించినట్లు ఆయన తెలిపారు.

28న 'చలో సిద్దేశ్వరం' : బైరెడ్డి

తిరుపతి(మంగళం): దశాబ్దాల కాలంగా రాయలసీమ అభివద్ధిని ఏ రాజకీయ పార్టీ నాయకులూ కాంక్షించలేదని, కానీ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించిన వారిలో రాయలసీమ ప్రాంతానికి చెందిన వారే ఉన్నారని రాయలసీమ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాయలసీమను అభివద్ధి చేసుకోవడానికి రాయలసీమ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేసుకున్నామని, కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 28న చలో సిద్దేశ్వరం ప్రజా ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించనున్నామన్నారు. 1200 కోట్లతో కేంద్ర ప్రభుత్వం 167 జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా సిద్దేశ్వరం-సంగమేశ్వరం వద్ద ఐకానిక్ బ్రిడ్జ్ ను నిర్మించాలని నిర్ణయించారని, ఈ ఐకానిక్ బ్రిడ్జ్ ద్వారా ఎటువంటి ఉపయోగం లేదని, బ్రిడ్జికం బ్యారేజ్ ను నిర్మించితే 80 నుండి 90 టీఎంసీల నీరు నిల్వ చేసుకుని రాయలసీమ అభివద్ధి చెందడానికి వీలు ఏర్పడుతుందని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో రాయలసీమ పోరాట సమితి కన్వీనర్ నవీన్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీకాంత్ నాయుడు, రెడ్డి భాష పాల్గొన్నారు.

'యువత మేలుకో' పోస్టర్ ఆవిష్కరణ

తిరుపతి(మంగళం): 'మన యువత-మన భవిత' పేరుతో అధికార పార్టీ రాష్ట్రంలో యువతను మోసం చేసిన తీరును వివరిస్తూ యువత మేలుకో అనే నినాదంతో శ్రీకాకుళం రణస్థలంలో జనవరి 12న జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ యువశక్తి భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నారని జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్ తెలిపారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్రంలోని యువతకు ఉద్యోగాలు కల్పించకుండా మోసం చేస్తున్నారని ఆరోపించారు. యువత భవిష్యత్తుకు భరోసా జనసేన పార్టీతోనే సాధ్యమని స్పష్టం చేశారు. జనసేన పార్టీ తిరుపతి ఇంచార్జి కిరణ్ రాయల్ మాట్లాడుతూ నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ కూడా విడుదల చేయలేదన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలను అణచివేయడానికి సీఎం జగన్ జీవోలు విడుదల చేశారని, కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వంలో, టిడిపి ప్రభుత్వంలో గాని ప్రతిపక్ష నాయకుడిగా కొనసాగిన జగన్, విజయమ్మ, షర్మిల పర్యటనలను అడ్డుకోవడానికి ఇటువంటి జీవోలు విడుదల చేసి ఉంటే రాష్ట్రంలో పర్యటించే వారేనా అని ప్రశ్నించారు. ఈ జీవోపై కోర్టులో తేల్చుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాజారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సుభాషిని, హేమంత్, గోపి పాల్గొన్నారు.

'పర్యావరణ పరిరక్షణ'కే పాదయాత్ర: కృష్ణ

తిరుపతి(మంగళం): భావితరాల పౌరులకు యోగ, పర్యావరణ పరిరక్షణ కోసం భారతదేశ పాదయాత్రను చేయడానికి సంకల్పించానని కర్ణాటక రాష్ట్రం, మైసూరు తాలూకా ఉద్బుర్ గ్రామానికి చెందిన అంతర్జాతీయ యోగా శిక్షకులు కృష్ణనాయక తెలిపారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బావి భారత పౌరులకు భారత సనాతన యోగా విశిష్టతను, పర్యావరణ పరిరక్షణ అనే అంశాలను పాదయాత్ర ద్వారా ఆయా ప్రాంతాల ప్రజలకు, విద్యార్థులకు తెలియజేస్తున్నానన్నారు. 15 వేల కిలోమీటర్ల లక్ష్యంగా గత ఏడాది అక్టోబర్ 16న మైసూర్ ప్యాలెస్ సమీపంలోని కోటే ఆంజనేయస్వామి ఆలయం వద్ద నుండి పాదయాత్రను ప్రారంభించానన్నారు. ఇప్పటివరకు 82 రోజుల్లో 2 వేల కిలోమీటర్లు నడిచానన్నారు. ప్రతి పాఠశాలకు వెళ్లి అక్కడి విద్యార్థులకు వాతావరణ పరిస్థితులు మారడానికి కారణాలు తెలుపుతూ చెట్లు యొక్క ఆవశ్యకతను వివరిస్తున్నానన్నారు. దేశ పౌరుడిగా జాతీయ సంక్షేమం కోసం మూడోసారి పాదయాత్రను చేస్తున్నానన్నారు. క్రికెటర్ జవగల్ శ్రీనాథ్ తనకు ఎంతో సపోర్టుగా ఉంటున్నారన్నారు.

బొలేరో వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-తడ

తడ మండల పరిధిలో జాతీయ రహదారిని దాటుతున్న మాధవరం కోదండం (65)ను బొలేరో వాహనం ఢీకొంది. ఈ ఘటనలో కోదండం అక్కడికక్కడే మృతి చెందాడు. తడ పోలీసులు తెలిపిన వివరాల మేరకు పల్లె పాళ్ళలో నివాసం ఉంటున్న కోదండం ప్లాస్టిక్ కవర్, ప్లాస్టిక్ బాటిల్స్, చెత్త ఏరుకుని అమ్మగా వచ్చిన డబ్బుతో జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో రోడ్డును దాటుతున్న కోదండంను వాహనం డీకొట్టడంతో తలకు తీవ్రమైన గాయమైందని, దీంతో అక్కడికక్కడే మృతి చెందాడన్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం సూళ్ళూరుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ప్లాస్టిక్ కవర్లు అమ్మితే కఠిన చర్యలు : కమిషనర్

ప్రజాశక్తి-గూడూరు

ప్రభుత్వం నిషేధించిన ప్లాస్టిక్ కవర్లను విక్రయించిన లేదా వినియోగించిన చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని గూడూరు మున్సిపల్ కమిషనర్ సాయినాథ్ స్పష్టం చేశారు. బుదవారం గూడూరు పట్టణంలో దుకాణాలను ఆయన ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నిషేధించినా ప్లాస్టిక్ కవర్ల అమ్మకాలు జరుపుతున్నారన్న సమాచారంతో మున్సిపల్ శాఖ అధికారులు దుకాణాలను తనిఖీ చేశారు. ఒక దుకాణంలో నిషేధించిన ప్లాస్టిక్ కవర్లు దొరకడంతో వాటిని సీజ్ చేశారు. మున్సిపల్ కమిషనర్ సాయినాథ్ మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లు వాడడం వలన పర్యావరణం దెబ్బతింటుందని, ప్రజలందరూ కవర్ల నిషేధానికి సహకరించాలని కోరారు.

మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం.729/2022

బిట్వీన్
గ్రంధి శారదాదేవి ....వాది
మరియు
సంకా పుణ్యవతి వగైరాలు ...ప్రతివాదులు
టు
చుండూరు విజయలక్ష్మి,
భర్త లేటు జగన్‌మోహన్‌రావు,
C/o చుండూరు రాధిక, సి2-35, డి.ఓ.యస్ కాలనీ,
సూళ్ళూరు పేట-524121, తిరుపతి జిల్లా.

పై నెంబరు దావా ఓ.యస్.నెం.729/2022లో రెండవ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు ద్వారాను, రిజిస్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపవలసినదిగా పై కోర్టువారు ఆర్డరు వేస్తూ ది.18-01-2023వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం గం॥10-30ని॥లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల శ్రీ కోర్టువారిచే మీ పరోక్షముగా విచారించి తీర్మానించ బడునని యిందుమూలముగా తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదా తేదీ:18-01-2023

ఇట్లు
మాదినేని రామ్ ప్రసాద్,
వాది తరపు న్యాయవాది,
సెల్.నెం.9246469955,
తెనాలి.

మహారాజశ్రీ నర్సీపట్నం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
H.M.O.P. 52/2022

Between : తడెల లక్ష్మి W/o వాసు ... పిటీషనర్
And : తడెల వాసు S/o వెంకటస్వామి, వయస్సు 33 సంవత్సరాలు, R/o D.No.20-1-415 H/1, సుభాష్‌నగర్, కొర్లగుంట, తిరుపతిటౌన్ మరియు జిల్లా -రెస్పాండెంట్

జనరల్ నోటీసు

పై నంబరు పిటీషన్‌లో పిటీషనర్ అయిన తడెల లక్ష్మి, తన భర్త నుంచి విడాకులు కోరుతూ మహారాజశ్రీ నర్సీపట్నం సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో పిటీషన్ HMOP52/2022 దాఖలు చేసియున్నారు. కావున కోర్టువారి ఆదేశానుసారము మీకు ఎన్నిసార్లు పంపించినను తీసుకోనందున శ్రీకోర్టు వారు పేపర్ పబ్లికేషన్ ద్వారా నోటీసులు పంపించమని ఆదేశించినందున ఈ పేపర్ ద్వారా నోటీసు పంపడమైనది. సదరు విషయములో మీకు ఎట్టి ఆక్షేపణలు యున్ననూ **తే01-02-2023దిన ఉదయం 10-30 గంటలకు** పై కోర్టు వారి యెదుట స్వయంగా కాని అడ్వకేటు ద్వారా కాని హాజరై తమకు గల ఆక్షేపణలు తెలియపరచవలెను. లేనిచో సదరు విషయమై మీ పరోక్షమున విచారించి తీర్మానము చేయుదురు అని ఈ నోటీసు మూలంగా తెలియపర్చడమైనది.

వి.డి.వి. మూర్తి
అడ్వకేట్
పెదబొడ్డేపల్లి, నర్సీపట్నం,
సెల్ : 9966666978
9110370290

నర్సీపట్నం
తే02-01-2023ది